నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

సోమవారం 16 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 16, 2023
YADADRI BHUVANAGIRI



తెలంగాణ భవన్‌లో ఆదివారం భువనగిరి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి బీఫామ్ అందిస్తున్న పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

# ప్రగతి పథంలో భువనగిరి

## ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి జోరు



- రూ. 5వేల కోట్లకు పైగా నిధులతో ఎన్నో పనులు
- కొత్త జిల్లా ఏర్పాటుతో మారిన రూపురేఖలు
- అద్భుతంగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణం
- అద్దంలా మెరుస్తున్న పల్లె, పట్నం రోడ్లు
- భువనగిరి, పోచంపల్లిలో ప్రధాన రహదారుల విస్తరణ
- మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో నీటి కష్టాలకు చెక్
- కిడ్నీ బాధితుల కోసం అందుబాటులోకి డయాలసిస్ సెంటర్
- టీ-హబ్ ఏర్పాటు.. ఫ్రీగా ఫిజియోథెరపీ సేవలు
- క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం.. కాలేజీ గ్రౌండ్
- సుందరంగా మినీ ట్యాంక్ బండ్.. పార్కుల నిర్మాణం
- ఆధునిక హంగులతో జిల్లా గ్రంథాలయం

విద్యుత్ వెలుగుల్లో భువనగిరి పట్టణం

తెలంగాణ త్యాగధనులను గన్న తెగువగల్ల ప్రాంతం భువనగిరి. సమైక్య పాలనలో అడుగడుగునా తెలంగాణ అస్థిత్వాన్ని ఆగంబట్టించి.. చెరబట్టిన సందర్భాన్ని చవి చూసింది. అన్ని రంగాల్లో తీవ్ర వివక్షకు గురై ఎడారిగా, కరువు నేలగా మారిన పరిస్థితులను అనుభవించింది. పల్లెలన్నీ బోసిపోయి, సాగు భూములన్నీ బీడు వారి, గొంతు తడుపుకోవడానికి గుక్కెడు నీటి కోసం ఆకాశం వైపు దీనంగా చూసే దుస్థితి. కానీ కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో భువనగిరి పులకరించింది. నేడు నియోజకవర్గం అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నేతృత్వంలో సుమారు రూ.5వేల కోట్లకు పైగా నిధులతో ఎన్నో పనులు పూర్తయ్యాయి. మరికొన్ని తుది దశలో ఉన్నాయి. భువనగిరి, భూదాన్‌పోచంపల్లి ప్రధాన రోడ్ల విస్తరణతో కొత్తరూపు సంతరించుకున్నాయి. భువనగిరిలో మినీ ట్యాంక్‌బండ్, పార్కులు, ఇండోర్ స్టేడియం, కాలేజీ గ్రౌండ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఏరియా ఆస్ప త్రిలో కొత్తగా నవజాత శిశు సంరక్షణ, డయాలసిస్, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మోడల్ రైతు బజార్ ఏర్పాటుతో ప్రజలకు ఒకేచోట వస్తువులు లభిస్తున్నాయి. డబుల్ బెడ్రూం ఇండ్లు, విరివిగా వంతెనల నిర్మాణాలు చేపట్టారు. రాయగిరి మెట్లబావిని పునరుద్ధరించి పర్యాటక కేంద్రంగా మార్చారు.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)*

## ఆరు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

6లో..

- మిగతా స్థానాలపై కుదరని సయోధ్య

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్15(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లను ప్రకటించింది. నల్లగొండకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్‌కు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడకు పద్మావతి, నకిరేకల్‌కు మిగతా III లో...





# ప్రతి ఇంటా కేసీఆర్ ధీమా

## అన్ని వర్గాలు మెచ్చేలా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో



- బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా
- రైతుబంధు దశలవారీగా రూ.16వేలకు పెంపు
- ఆసరా పింఛన్లు రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంపు
- అర్హులైన మహిళలకు రూ.400కే వంటగ్యాస్ సిలిండర్

II లో..









## సంక్షేమ పథం.. సకల జనహితం

- అగ్రవర్ణ పేదలకు సైతం గురుకుల విద్య
- రూ.15లక్షలకు ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి
- సీపీఎస్ ఉద్యోగులకు తీపి కబురు
- అసైన్డ్ భూమి పట్టాలు, అనాథ పిల్లలపైనా ప్రత్యేక పాలసీ
- జిల్లా వ్యాప్తంగా సంబురాల్లో సబ్బండ వర్గాలు
- పలుచోట్ల సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు
- పటాకులు కాల్చి పండుగ చేసుకున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.** మ్యానిఫెస్టో అంశాలు వెలువడిన వెంటనే ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు సామాన్య ప్రజలు సైతం సంబురాలు జరుపుకొన్నారు. మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేశారు. కేసీఆర్ బీమా– ప్రతి ఇంటా ధీమా పేరుతో బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల బీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలందరికీ రూ.3వేల భృతి పథకాలపై ప్రశంసల వర్షం కురుస్తున్నది. దాంతోపాటు ఆసరా పెన్షన్లను దశలవారీగా రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంచడం పట్ల లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. ఇక రైతు బంధు పథకం ద్వారా ఏడాదిలో ఎకరానికి గరిష్ఠ సాయం రూ.16,000లకు పెంచడం పట్ల రైతన్నల్లో హర్షం వ్యక్తమవుతు న్నది. మరోసారి రైతుబంధు పెంపుతో రైతు బాంధవుడిగా కేసీఆర్‌ను కీర్తిస్తున్నారు. ఇక తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. పేద లకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ ల్యాండ్స్‌తో పాటు అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో వెల్లడించారు. వీటితో పాటు ఇప్పటికే కొనసాగుతున్న దళితబంధు, బీసీలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మితోపాటు మిగతా అన్ని పథకాలను విజయవం తంగా కొనసాగించనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. తాజాగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలకు కోట్లాది రూపాయల లబ్ధి చేకూరనున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)*



యాదగిరిగుట్టలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్‌ఎస్ శ్రేణులు